# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 28 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 310

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2 నుంచి 9 వరకు

రాజీవ్ యువ వికాసం

## మంజూరు

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

2లో



2లో

## ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

'దురదృష్టవశాత్తు గణేశ్ విగ్రహాలను సైతం విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. చిన్నగా కళ్లు ఉన్న వినాయకుడి విగ్రహాలు, సరిగ్గా కళ్లు తెరవని రీతిలో ఉన్నవి కూడా వాటిలో ఉంటున్నాయి. అంతేకాదు చివరకు హెూలీ రంగులను సైతం విదేశాల్లో తయారీ చేస్తున్నవే వినియోగిస్తున్నాం. అలంకరణ దీపాలు, బాణసంచా, బొమ్మలు, మతపరమైన విగ్రహాలు తరచూ చైనా నుంచి తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటున్నాం. కొన్నేళ్లుగా పండుగ విక్రయాల్లో విదేశీ వస్తువులదే ఆధిపత్యం ఉంటోంది. ఇది స్థానిక కళాకారులు, తయారీదారులపై ప్రభావం చూపిస్తోంది"





# భూభారతి పేద రైతులకు చుట్టం

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరున్స్

"ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి. ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి. ఈనెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలి. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలి"అని సీఎం దిశానిర్దేశం

**హైదరాబాద్:** భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు.

## సింగరేణి జాగృతి ఆవిర్భావం

### కోఆర్డినేటర్లను నియమించిన కవిత




**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ-బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం.

కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు.

## మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

- ఎకానమిలో నాలుగో స్థానంలో భారత్
- అంజయ్యకు జరిగిన అవమానే..రేవంత్‌కు జరిగింది
- సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్
- ఆపరేషన్ సిందూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు
- మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



2లో



2లో

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఛత్తీస్‌ఘడ్‌లో 18మంది లొంగుబాటు

కాళేశ్వరం కమిషన్ విచారణకు

## కెసిఆర్ హాజరు?

గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది..



2 లో

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



2 లో

# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

హైదరాబాద్: మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమిలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని

లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటి-కై-నా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని లక్ష్మణ్ ఆరోపించారు. మీడియా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చారు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు మోడీ.. దేశంలో అభివృద్ధి తారాస్థాయికి చేరుకుంటుందని గుర్తు చేశారు. కానీ, ఎమర్జెన్సీ పెట్టింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అయితే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్ చేరుకుంది.. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు.

ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీనీ కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు.. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

అయితే, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో భారత ప్రజలు లేరు.. రేవంత్ రెడ్డి మూడు రోజులు ఢిల్లీలో పడిగాపులు పడ్డారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం



గాంధీనగర్: భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా

దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోద

11వ స్థానం.

కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి

అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్య్రం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు.

# కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు

కడప:అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫోటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు

రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు.

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు

జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?

హైదరాబాద్: కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ-టె-ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.

భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపూరం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ-÷-నతో పాటు- పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ- సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ-, హనుమకొండ తోపాటు- వరంగల్ రూరల్ చుట్టు- పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేములవాడలలో దాదాపు రెండు గంటలపాటు- వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటమునిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు- పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు- దంచికొట్టింది. దీంతో కొండగట్టు-లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట

స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట - గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం



2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్

**న్యూఢిల్లీ:** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ-స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# కేంద్ర ప్రభుత్వానిది "అధర్మయుద్ధం".


హైదరాబాద్, మే 27:




**మావోయిస్టులను చంపి విజయంగా భావించడం సిగ్గుచేటు.**
**మృతదేహాలను కూడా ఇవ్వకుండా వారే కాల్చేస్తారా..**
**వామపక్ష పార్టీల నేతల ఆగ్రహం.**

మావోయిస్టుల ఉద్యమం అంటేనే భయపడిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చివరికి వారి శవాలను చూసి కూడ వణికి పోతున్నారని, కేంద్ర ప్రభుత్వానిది పూర్తిగా అధర్మ యుద్ధం అని వామపక్షాల పార్టీల నాయకులు, శాంతి చర్చల సంఘంనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అను క్షణం శ్రీరాముడి నామం జపించే బిజెపి పాలకులకు రావణుడు యుద్ధంలో మరణిస్తే ఆయన దహన సంస్కారాలకు సంబంధించి రాముడు చేసిన హితబోధ తెలియదా అనీ ప్రశ్నించారు. ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరో 6 మంది మావోయిస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకుండ పోలీసులే దహనం చేయడాన్ని వారు తీవ్ర ఖండించారు. హిందుత్వం పేరుతో ఊరేగే బిజెపి పాలకులు మరీ ఏ ధర్మం ప్రకారం మావోస్టుల మృతదేహాలను దహనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ సి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, శాంతి చర్చల కమిటీ నాయకులు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, జాన్ వెస్లీ సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి, జెవి.చలపతి రావు(సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ) సి.హెచ్ మురహరి (ఎస్యు సి ఐ సుధాకర్(ఎంసిపిఐ(యు), హమ్మేష్ ( మాస్ లైన్), జానకిరామ్ ఆర్.ఎస్.పి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో అనేక ఘర్షణలు జరిగాయని, అనేక మంది చనిపోయారని, కానీ శవాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలకు పాల్పడిన చరిత్ర ఎక్కడా లేదన్నారు. ఒక్కరు చనిపోతే సంబురాలు చేసుకోవడం, ఇది గర్వకారణమని చెప్పడం బిజెపి పాలకులకు మాత్రమే చెల్లిందని పేర్కొన్నారు. రామ భక్తులమని, రామ మందిరం కట్టించామని చెప్పే బిజెపి నాయకులకు అసలు రామాయణం తెలుసా? తెలియకపోతే వాల్మీకి రామాయణం చదవాలని, తద్వారా యుద్ధకాండలో రాముడు స్వయంగా రావణాసురుడు చనిపోతే ఆయన అంతిమ సంస్కారాల కోసం చేసిన హితబోధను తెలుసుకోవాలన్నారు. మనిషి బతికున్నంత వరకు మాత్రమే శత్రువని, చనిపోయిన తర్వాత శత్రుత్వం అనేది మనుస్సులో ఉండకూడదని రాముడు విభూషణడికి చేసిన హితబోధ రావణాసురుడి అంత్యక్రియలకు అదేశించిన అంశం తెలుసుందన్నారు. మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం అత్యంత దుర్మార్గమని, హిందుత్వ వారసులమని చెప్పుకునే బిజెపి నేతలకు ఇది కూడా తెలియకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మావోయిస్టులు మృత దేహాలను ఏ ప్రమాణాలు పాటించి పోలీసులే దహనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మావోయిస్టుల మృతదేహాలను అప్పగిస్తే స్థానిక రాష్ట్రాల్లో శాంతి భద్రతల సమస్య వస్తుందని కేంద్రం ప్రకటించమంటే ఈ సమాజం కోసం పోరాడుతున్న మావోయిస్టుల ఉద్యమానికి మద్దతు పలుకుతున్నట్లే కదా అన్నారు. ఒక వేళ మావోయిస్టుల ఉద్యమానికి ప్రజల మద్దతు లేకపోతే వారు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రజా మద్దతు ఉన్న మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు కేంద్రం ఎందుకు వెనకడుగు వేస్తుందని నిలదీశారు. అభివృద్ధి అనేది ప్రజల కోసమైతే కేంద్రం మావోయిస్టులతో చర్చలు జరిపేదని, కాని వారి ఆరాటమంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడమేనన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల మభ్యపెడుతూ అటవిని నాశనం చేస్తూ పర్యావరణానికి విఘతం కలిగిస్తోందని. ఇదే జరిగితే భవిష్యత్ మానవళి ఉనికికే ప్రమాదంలో పడనుందని హెచ్చరించారు.

## పసుపు బోర్డుకు కార్యాలయం కేటాయింపు.


GOVERNMENT OF TELANGANA
TRANSPORT, ROADS & BUILDINGS (BLDGS) DEPARTMENT

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 27:

నగరంలోని వినాయక్ నగర్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ పసుపుబోర్డు కార్యాలయానికి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ప్రకటన విడుదల చేశారు. గతంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన విషయం తెలిసిందే. ఎంపీ అరవింద్ క్రుషి వల్లే ఇది సాధ్యమైందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 27:



కలియుగ ప్రత్యక్ష దైవం అయినా తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకన్నారు. ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలలో శ్రీవారి కళ్యాణం జరిపించి, వేద పండితుల చేతులమీదుగా ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఇందూర్ నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# లోన్ వడ్డీ రేట్లు పెంపు..

కొత్త ఏడాదిలో మీరు హెూమ్ లోన్, పర్సనల్ లోన్ వంటివి తీసుకోవాలని భావిస్తున్నారా? మీకో అలర్ట్. ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా మరో రెండు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. ఆయా బ్యాంకుల్లో కొత్త వడ్డీ రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రుణాలు తీసుకునే వారికి పలు బ్యాంకులు ఝలక్ ఇచ్చాయి. ఎంపిక చేసిన టెన్యూర్లపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్లు పెంచాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. అందులో ఐసీఐసీఐ బ్యాంక్ 10 బేసిస్ పేయింట్ల మేర ఎంసీఎల్ఆర్ రేటు పెంచింది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ 5 బేసిస్ పాయింట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. ఈ క్రమంలో జనవరి 1, 2024 తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంకుల్లో లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లెండింగ్ రేట్లు..

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్ సైట్ ప్రకారం.. ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. కొత్త రేట్ల ప్రకారం ఓవర్ నైట్ రేటు 8.6 శాతం, నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.6 శాతానికి పెంచింది. అలాగే మూడే నెలలో ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెంచింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 9.10 శాతానికి పెంచింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్.. బంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది.



దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతానికి పెంచింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.30 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.60 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.70 శాతానికి పెంచింది.

యెస్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో ఎంసీఎల్ఆర్ కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 9.2 శాతంగా ఉంది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 9.45 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10.25 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 10.50 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ ప్రకారం.. జనవరి 1, 2024 నుంచి ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ తెలిపింది. దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతానికి చేరింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం, మూడు ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.80 శాతంగా ఉంది.

# డీమ్యాట్ అకౌంట్ ఉందా?



ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు తప్పనిసరిగా డీమ్యాట్ అకౌంట్ ఉండాలి. అయితే, డీమ్యాట్ ఖాతా కలిగిన వారు ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. అలా జరిగినట్లయితే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. దీంతో షేర్లు కొనడం, అమ్మడం చేయలేరు. అప్పుడు ఏం చేయాలంటే?

డీమ్యాట్ అకౌంట్ లేదా ట్రేడింగ్ అకౌంట్ అనేవి స్టాక్ మార్కెట్లు, మల్టీ కమేడిటీ ఎక్స్చేంజీల్లో షేర్లు, సెక్యూరిటీలు కొనడం, అమ్మడం చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. డీమ్యాట్ అకౌంట్ ద్వారానే ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్, మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ లో ట్రేడింగ్ చేసేందుకు వీలవుతుంది. అయితే, మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ గా మారిపోయే ప్రమాదం ఉంది. వరుసగా 12 నెలల పాటు మీ డీమ్యాట్ ఖాతా ద్వారా ఎలాంటి ట్రేడింగ్ జరగకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. ఆ వివరాలు తెలుసుకుందాం. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) 2023, జూన్ 30న జారీ చేసిన సర్క్యూలర్ ప్రకారం.. ట్రేడింగ్ అకౌండ్ వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఇనాక్టివ్ గా ఉంటే దానిని స్టాక్ బ్రోకర్లు డార్మాంట్ అకౌంట్ గా పరిగణిస్తారు. ఆ తర్వాత షేర్లు కొనడం, అమ్మడం వంటివి చేయలేరు. తిరిగి తమ ఖాతాను రీయాక్టివేట్ చేసుకునే వారుకు అకౌంట్ ఫ్రీజ్ లోనే ఉంటుంది. ఎన్ఎస్ఈ జారీ చేసిన ఈ సర్క్యూలర్ ఇతర స్టాక్ ఎక్స్చేంజీలకు సైతం వర్తిస్తుంది. ట్రేడింగ్ అంటే స్టాక్ ఎక్స్చేంజీల నుంచి సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, అమ్మడం ఉంటుంది. అందులో ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్, షేర్లు, బాండ్లు, కమోడిటీల వంటివి ఉంటాయి.

మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకపోవడం వల్ల మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ అకౌంట్ గా మారిపోయినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి మీ ఖాతాను రియాక్టివేట్ చేసుకోవచ్చు. అయితే, ఇది ఎన్ని రోజుల పాటు ఇనాక్టివ్ స్టేజ్ లో ఉందో దానిపై ఆధారపడి ఉంటుందని స్టాక్ బ్రోకర్స్ చెబుతున్నారు. సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఇందులో రెండు రకాలుగా ఉన్నాయి. మొదటిది.. మీ డీమ్యాట్ ఖాతా 12 నెలల నుంచి 24 నెలల వలకు డార్మాంట్ అకౌంట్ గా మారడం. రెండోది 24 నెలలకుపైగా మీ ఖాతా నిద్రాణం లో ఉండిపోవడం. మొదటి కేసులో.. 12 నెలల నుంచి 24 నెలల మధ్య ఉన్నట్లయితే దానిని ఈజీగానే ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇందులో వన్ టైమ్ పాస్ట్ వర్డ్ ప్రాసెస్ సైతం అందుబాటులో ఉంటుంది. ఇది పూర్తిగా స్టాక్ బ్రోకర్, ఇన్వెస్టర్ మధ్య జరుగుతుంది. 24 నెలల తర్వాత రియాక్టివేట్ కోసం రిక్వెస్ట్ చేస్తే మాత్రం రీ-కేవైస్ చేయాల్సి ఉంటుంది. అలాగే వ్యక్తిగతంగా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా పూర్తి చేయవచ్చు.

# క్రెడిట్ స్కోర్ చెక్ చేస్కుంటున్నారా?




లోన్ తీసుకునే వారికి, క్రెడిట్ కార్డులు పొందాలనుకున్నా.. తక్కువ వడ్డీకి రుణం కావాలన్నా.. క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది 750 కంటే ఎక్కువ ఉంటే.. మెరుగైన క్రెడిట్ హిస్టరీ ఉన్నట్లు భావిస్తారు. అయితే దీనిని ఎలా చెక్ చేసుకోవాలో చాలా మందికి తెలియదు.

ఇప్పుడు ఫోన్పే యూపీఐ యాప్లోనే క్రెడిట్ స్కోరు చెక్ చేసుకునే వీలుంది.

ప్రముఖ ఫిన్టెక్ సంస్థ ఫోన్పే యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఫీచర్లు తీసుకొస్తోంది. తాజాగా క్రెడిట్ అనే ఒక కొత్త ఫీచర్ లాంఛ్ చేసింది. దీంట్లో సిబిల్ స్కోరుతో పాటు క్రెడిట్ స్కోరు బిల్లు.. రుణ చెల్లింపుల సమాచారాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చు. ఇంకా క్రెడిట్ కార్డుల నిర్వహణ, బిల్ పేమెంట్స్, రుణ వాయిదాల చెల్లింపుల వివరాల్ని కూడా ఈ ఫీచర్తో సమర్థంగా మేనేజ్ చేసుకోవచ్చని తెలిపింది ఫోన్పే. ఇప్పుడు ఈ యాప్లో ఉచితంగానే సిబిల్ స్కోరు చెక్ ఎలా చేసుకోవాలనే దాని గురించి తెలుసుకుందాం. ఫోన్పే యాప్ ఓపెన్ చేయగానే.. హెూం పేజీలోనే క్రెడిట్ అనే ట్యాబ్ కనిపిస్తుంది. ఒకవేళ అది కనిపించకుంటే యాప్ అప్డేట్ చేసుకోవాలి. క్రెడిట్పై క్లిక్ చేస్తే.. క్రెడిట్ స్కోరు ఫర్ ఫ్రీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాని కింద చెక్ నౌ అనే బటన్పై క్లిక్ చేయాలి. క్రెడిట్ స్కోరు మీకు అక్కడ కనిపిస్తుంది. ఈ స్కోరును ఎక్స్పీరియెన్ క్రెడిట్ బ్యూరో అందిస్తుంది. ఈ స్కోరుతో పాటు సకాలంలో పేమెంట్స్, క్రెడిట్ వినియోగ పరిమితి, క్రెడిట్ ఏజ్, క్రెడిట్ మిక్స్, లోన్ ఎంక్వైరీలు వంటి ఇతర సమాచారం కూడా చూసుకోవచ్చు.

ఈ ఫీచర్లో మేనేజ్ క్రెడిట్స్, లోన్ ప్రొఫైల్, పేమెంట్ డ్యూస్ వంటి 3 ఆప్షన్లు కనిపిస్తాయి. వీటితో క్రెడిట్ కార్డుల మేనేజ్మెంట్, రుణ చెల్లింపులు వంటి సమాచారం సమర్థంగా నిర్వహించుకోవచ్చని తెలిపింది ఫోన్పే. సంబంధిత సమాచారాన్ని ఎంటర్ చేసి ఎప్పటికప్పుడు బిల్, ఈఎంఐ పేమెంట్ స్థితి సమీక్షించుకోవచ్చు కూడా. అయితే ఫోన్పేలో లాగిన అయ్యాక.. ఫోన్ నంబర్.. పాన్ కార్డుతో లింక్ అయిన నంబర్ ఒకటే అయి ఉండాలి. ఇక సిబిల్ స్కోరు లోన్ రావడంలో.. క్రెడిట్ కార్డుల్ని పొందడంలో కీలకంగా వ్యవహరిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. 750 ఆపైన క్రెడిట్ స్కోరు ఉంటే.. మెరుగైనదిగా భావిస్తుంటారు. అంతకంటే తక్కువ ఉంటే యావరేజ్, బిలో యావరేజ్ కేటగిరీల కింద ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే ఈజీగా లోన్లు రావడమే కాకుండా.. ఎక్కువ లిమిట్తో క్రెడిట్ కార్డులు పొందొచ్చు. ఇంకా.. లోన్ వడ్డీ రేట్లలో రాయితీ కూడా ఉండొచ్చు. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందే వీలుంటుంది.

# ఆ స్కీమ్‌తో అధిక లాభం!




ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ న్యూఇయర్ గిఫ్ట్ అందించింది. తమ కస్టమర్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ స్పెషల్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే మరో స్కీమ్ లో వడ్డీ రేటు కోత పెట్టింది. తాజా వడ్డీ రేట్ల సవరణ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) తమ కస్టమర్లకు నూతన సంవత్సర గిఫ్ట్ అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. తాజాగా పలు టెన్యూర్లపై వడ్డీ రేట్లను ఏకంగా 45 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే సమయంలో మరికొన్నింటిపై తగ్గించింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది.

వడ్డీ రేట్లు పెరిగిన టెన్యూర్లు ఇవే..

పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాజాగా వివిధ టెన్యూర్లపై వడ్డీ రేట్లు పెంచింది. అందులో 180 రోజుల నుంచి 270 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు 5.5 శాతంగా ఉండగా దానిని 6 శాతానికి పెంచింది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ప్రస్తుతం 5.80 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25కి చేరింది.

అలాగే 400 రోజుల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 45 బేసిస్ పాయింట్లు పెంచి 6.80 శాతం నుంచి 7.25 శాతానికి చేర్చింది. అయితే, ఇదే సమయంలో 444 రోజుల స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లను తగ్గించింది. 45 బేసిస్ పాయింట్లు కోత పెట్టి ప్రస్తుతం 7.25 శాతం ఉన్న వడ్డీ రేటును 6.80 శాతానికి తగ్గించింది.

వేగుచుక్క



# ఇంట్రెస్టింగ్‌గా 'కుబేరా' టీజర్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక నటించిన 'కుబేరా' టీజర్ విడుదలైంది. ధనవంతులు, పేదల మధ్య సంఘర్షణల నేపథ్యంలో ఈ చిత్రం ఉండబోతోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం, విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. జూన్ 20న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

తమిళ హీరో ధనుష్, కింగ్ అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కుబేరా'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. జిమ్ సార్బ్, దలీప్ తాహిల్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ గ్లింప్స్, క్యారక్టర్ పోస్టర్లు విశేషంగా ఆకట్టుకోగా.. 'పోయిరా మావా' అనే ఫస్ట్ సాంగ్ బాగా వైరల్ అయింది. దీంతో అందరిలో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా టీజర్ ను మేకర్స్ లాంచ్ చేసారు.

"నాది నాది నాది నాదే ఈ లోకమంతా.. నేల నాది, గింజ నాది, కాలు నాది, కనులు నావి, భూగర్భపు సిరులు నావి.. కోట నాది, కొలువు నాది, కోరుకున్నదల్లా నాది.. నాది నాది నాది నాదే ఈ లోకమంతా" అంటూ ఓ బ్యాగ్రౌండ్ సాంగ్ తో ప్రారంభమైన 'కుబేరా' టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇది ధనవంతులు, పేదవాళ్ళు.. అధికారం, నైతిక విలువల మధ్య జరిగే సంఘర్షణల నేపథ్యంలో రూపొందిన సోషల్ థ్రిల్లర్ అని అనిపిస్తోంది. ఇందులో ధనవంతుడిగా జిమ్ సార్బ్ కనిపిస్తే.. బిచ్చగాడిగా ధనుష్ కనిపించారు. నాగార్జున ఒక ఆఫీసర్‌గా, రష్మిక మిడిల్ క్లాస్ అమ్మాయి పాత్రల్లో ఆకట్టుకున్నారు. కథేంటనేది పెద్దగా రివీల్ చేయకుండా, సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా 'కుబేరా' టీజర్ ను కట్ చేశారు. ఇప్పటివరకూ సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరుగాంచిన శేఖర్ కమ్ముల.. ఈసారి తన జోన్ నుంచి బయటకు ఏదో కొత్త కథను చెప్పబోతున్నట్లు స్పష్టమైంది. దేవిశ్రీ ప్రసాద్ బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలిచింది. ఒక ట్రాన్స్ లోకి తీసుకెళ్తుంది. విజువల్స్ కూడా చాలా బాగున్నాయి. ధనుష్, నాగ్, రష్మిక తమ పాత్రల్లో అద్భుతంగా కనిపించారు.

'కుబేరా' చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మించారు. జూన్ 20వ తేదీన తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు.

# బన్నీ -అట్లీ మూవీకి రెండు టైటిల్స్?..





అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రాబోయే భారీ సినిమా ఇప్పటికే బజ్ క్రియేట్ చేస్తోంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సుమారు రూ.600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉండనున్నారని సమాచారం. బన్నీ మూడు పాత్రల్లో కనిపించనున్న ఈ మూవీకి రెండు టైటిల్స్ 'సూపర్ హీరో', 'ఐకాన్' ప్రచారంలో ఉన్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ దర్శకత్వంలో కాంబినేషన్లో తెరకెక్కుతోన్న మూవీపై అప్పుడే అంచనాలు భారీగా పెరిగిపోయాయి. సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ సినిమాలో ఏకంగా ఐదుగురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తోంది. సూపర్ హీరో కాన్సెప్ట్‌తో రానున్న ఈ సినిమా మార్వెల్, అవెంజర్స్ లాంటి హాలీవుడ్ కల్ట్ క్లాసిక్స్ తరహాలో ఉంటుందని టాక్. ఇందులో అల్లు అర్జున్ ఏకంగా మూడు పాత్రల్లో కనిపించనున్నాడట. 'పుష్ప 2'తో బన్నీ క్రేజ్ ఇంటర్నేషనల్ స్థాయికి చేరింది. దాన్ని దృష్టిలో పెట్టుకునే అట్లీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. దీనికోసం అంతర్జాతీయ గ్రాఫిక్ సంస్థలు పనిచేయనున్నాయి. మొత్తానికి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రకంపనలు రేపుతోన్న ఈ మూవీ రిలీజ్ సమయానికి ఇంకెంత హైప్ క్రియేట్ చేస్తుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్లుగా ఇప్పటికే దీపికా పదుకోన్, మృణాళ్ ఠాకూర్, భాగ్యశ్రీ బోర్సే ఖరారైనట్టు తెలుస్తున్నది. మిగతా రెండు పాత్రలూ ఎవర్ని వరిస్తాయో చూడాలి. ఈ సినిమాకు రెండు టైటిల్స్ ప్రస్తుతం ప్రచారంలో ఉన్నాయి. ఒకటి 'సూపర్ హీరో' కాగా.. రెండోది 'ఐకాన్'. 'వకీల్ సాబ్' డైరెక్టర్ వేణు శ్రీరామ్ బన్నీ కోసమే గతంలో 'ఐకాన్' అనే టైటిల్ రిజిస్టర్ చేయించాడు. ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కకపోవడంతో 'ఐకాన్' అనే టైటిల్ అట్లీ సినిమా కోసం వాడుకోనున్నట్లు తెలుస్తోంది.దీంతో ఈ టైటిలే పర్‌ఫెక్ట్‌గా ఉంటుందని అనుకుంటున్నారట. ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకోవడంతో ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.

# 'ఆ నలుగురు'లో నేను లేను..



తెలుగు చిత్రసీమను ఉద్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విడుదల చేసిన ప్రకటన ప్రస్తుతం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. తెలుగు చిత్రసీమలో ఉన్నవారికి ప్రభుత్వం పట్ల కనీస కృతజ్ఞత, మర్యాద లేదని పవన్ పేర్కొనడం హాట్ టాపిక్ గా మారింది. 'హరి హర వీరమల్లు' సినిమా విడుదలకు ముందు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు బంద్ చేస్తారనే వార్త వచ్చిన నేపథ్యంలో.. తెలుగు చిత్ర పరిశ్రమకు పవన్ కొన్ని ప్రశ్నలు సంధించారు. దీనిపై అగ్ర నిర్మాత అల్లు అరవింద్ తాజాగా స్పందించారు. పవన్ కళ్యాణ్ ప్రశ్నలు సమర్థనీయంగా ఉన్నాయని అన్నారు.

టాలీవుడ్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై అల్లు అరవింద్ ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. "రెండు రోజుల నుంచి 'ఆ నలుగురు.. ఆ నలుగురు' అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ నలుగురి కబంధ హస్తాల్లోనే ఇండస్ట్రీ ఉన్నట్టు నెగెటివ్ షెడ్ లో ప్రచారం చేస్తున్నారు. ఆ నలుగురికి నాకు సంబంధం లేదు.. ఆ నలుగురిలో నేను లేను. అందులో నన్ను కలపకండి. 'ఆ నలుగురు' అనేది 15 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. తర్వాతి కాలంలో ఆ నలుగురు కాస్తా 'ఆ పది' అయ్యింది. అది ఎవరూ పట్టించుకోలేదు. థియేటర్లన్నీ ఓ పది మంది దగ్గర ఉన్నాయి" అని అల్లు అరవింద్ అన్నారు.

"నేను 'ఆ నలుగురు' వ్యాపారంలో లేను. కోవిడ్ టైంలోనే బయటకు వచ్చేసాను. తెలంగాణలో నాకు ఒకే ఒక్క థియేటర్ ఉంది. అది %ూూూ%. నేను దాని ఓనర్. కనుక నా దగ్గర ఒక్క థియేటర్ కూడా లీజులో లేదు. ఆంధ్రాలో కూడా అన్నీ వదిలేసుకుంటూ వచ్చాను. తెలుగు రాష్ట్రాల్లో 1500 థియేటర్లు ఉంటే, నాకు 15 లోపు ఉన్నాయి. లీజు పూర్తయ్యాక రెన్యువల్ చేయొద్దని మా స్టాఫ్‌కి చెప్పా. కనుక అవి కూడా త్వరలో ఉండవు. పాత అలవాటు ప్రకారం 'ఆ నలుగురు'లో నా ఫోటో కూడా వేస్తున్నారు. నన్ను కూడా విమర్శిస్తున్నారు. దయచేసి 'ఆ నలుగురు' అని వార్త వేసేప్పుడు నన్ను కలపకండి. నేను ఆ వ్యాపారంలో లేను. అన్నీ వదిలేసాను" అని అల్లు అరవింద్ చెప్పారు. "సినిమాలు తీయడమే గత 50 ఏళ్లుగా నా వృత్తి. నేను ఆ వృత్తినే నమ్ముకొని ఉన్నాను. మధ్యలో థియటర్లు అనేవి చిన్న అవకాశంగా వచ్చాయి. నాకు సరిపోవు అని బయటకు వచ్చేసాను. జూన్ 1 నుంచి థియేటర్లు మూసేస్తామని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్నారనే అంశంపై ఏపీ సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్ స్పందించిన తీరు సమంజసమైందని నేను భావిస్తున్నా. థియేటర్లకు సంబంధించిన ఏ మీటింగ్ కీ నేను వెళ్లలేదు. నాకు ఇష్టం లేక నేను కావాలని వెళ్ళలేదు. మూడు మీటింగ్స్ జరిగితే, మూడింటికీ వెళ్లలేదు. గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్లు, అసోసియేటెడ్ ప్రొడ్యూసర్స్‌నీ వెళ్లొద్దని చెప్పా"

"సింగిల్ స్క్రీన్ థియేటర్లు నిజంగానే చాలా కష్టాల్లో ఉన్నాయి. అయితే కష్టాలు ఉన్నప్పుడు ఇండస్ట్రీ పెద్దలతో, ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ గిల్డ్ తో డిస్కష్ చేయాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి కానీ అవేమీ లేకుండా జూన్ 1 నుంచి మేం థియేటర్లు మూసేస్తున్నాం అంటున్నారు. ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయం మీద నేను మాట్లాడను అని చిరాకు పడి నేను మీటింగ్ లకు వెళ్ళలేదు" "పవన్ కళ్యాణ్ సినిమా విడుదల కాబోతున్న సమయంలో థియేటర్లు మూసేస్తామని అనడం దుస్సాహసమే. అది ఎవరైనా అలా చేయకూడదు. ఎందుకంటే మన ఇండస్ట్రీ నుంచి వెళ్లి, ఎవరు అడిగినా ఇండస్ట్రీకి హెల్ప్ చేస్తున్న వ్యక్తి ఆయన. అశ్వినీదత్ సినిమా రేట్ల కోసం ఆమధ్య డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలిసాం. ఛాంబర్ తరపున వచ్చి సీఎం చంద్రబాబును కలవండి అని పవన్ అప్పుడు చెప్పారు. ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో ఎవరూ పట్టించుకోలేదు"

"పవన్ కళ్యాణ్, చంద్రబాబు మనకు తెలిసిన వారే కదా అని పనులు చేయించుకుంటున్నారే తప్ప.. ఛాంబర్ నుంచి అఫీషియల్ గా ఎవరూ వెళ్ళలేదు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక కలిసి వెళ్లాలి కదా. ఎవరూ వెళ్లలేదు" అని అల్లు అరవింద్ అన్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్న ప్రశ్నలన్నీ సమర్థనీయంగానే ఉన్నాయని పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం కచ్చితంగా అవసరమని అల్లు అరవింద్ చెప్పుకొచ్చారు.

# నాన్న భుజం మీద గన్ను పెట్టి కాలుస్తున్నారు..

'భైరవం' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా మంచు మనోజ్ వరుసగా ఇంటర్వ్యూలు చేస్తూ వచ్చారు. సినిమా సంగతులతో పాటుగా వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటున్నారు. లేటెస్టుగా ఓ పాడ్‌కాస్ట్‌లో మనోజ్ మంచు ఫ్యామిలీలో గొడవలపై స్పందించారు. ఇప్పటివరకూ తాము ఏ రోజూ ఆస్తి అడగలేదని, అసలు ఆస్తి వద్దని తన తండ్రి మోహన్ బాబుకి మెసేజ్ పెట్టానని మనోజ్ తెలిపారు. ఈ గొడవలతో వారిపై కోపం రావడం లేదని, ఎంతో బాధగా ఉందన్నారు. అబద్ధపు కేసులో తన భార్యా పిల్లల పేర్లను ఎఫ్ఐఆర్ లో పెట్టించడం తట్టుకోలేకపోయానని, కేవలం తనపై నెగ్గడానికి ఇదంతా చేసారని మనోజ్ ఆవేదన వ్యక్తం చేసారు.

"భార్యా పిల్లలు ఒక కుటుంబం నీపై ఆధారపడి ఉన్నప్పుడు, ఎదుటివాళ్లు కత్తులతో దాడి చేయడానికి వస్తున్నారు. నీ ముందు ఒక కత్తి పడి ఉంది. అలాంటప్పుడు ఏం చేస్తావు. ఆ కత్తి తీసుకొని అడ్డు పెట్టుకుంటావా? లేదా తల నరుక్కోండి అని చూస్తుంటావా? లేదా నీ వాళ్ల కోసం నువ్వు కత్తి ఎత్తుతావా? ఒంటరిగా ఉన్నప్పుడు ఎన్ని



అయినా పడగలం.. ఎన్నైనా చేయగలుగుతాం. నా లైఫ్ లోనూ అదే జరిగింది. నాకు ఒక కుటుంబం ఉంది. భార్య మౌనిక, పిల్లలు ఉన్నారు. ఆమె చిన్న ఏజ్ లోనే తల్లిదండ్రులను కోల్పోయింది. ఆమెకు జరిగింది ఎవరికీ జరగకూడదు. లైఫ్ లో తను కూడా చాలా చూసింది. ఆమెకు ఈ గొడవలతో ఏమాత్రం సంబంధం లేదు"

"ఇప్పటివరకూ మేము ఏ రోజూ ఆస్తి అడగలేదు. మేము అడిగినట్లు ప్రూవ్ చేయమనే నేను ఫైట్ చేస్తున్నా. గొడవైన వెంటనే సీసీ టీవీ కెమెరాలను మాయం చేసి, నాపై కంప్లెయింట్ చేశారు. ఇది ఎప్పుడూ జరిగేదే. కానీ ఈసారి అందరికీ తెలియాలనే బయటకు వచ్చి చెప్పా. అబద్ధాలు, నిందలు వేసి.. వాటిని నిజమని ఒప్పుకోమంటే నా వల్ల కాదు. ఎందుకంటే నాక్కూడా ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేను తప్పు చేస్తే దాక్కుంటా. కానీ నేను తప్పు చేయలేదు. కూర్చొని మాట్లాడదాం.. గొడవలొద్దని నేను ఫస్ట్ నుంచి చెబుతూనే ఉన్నా." "వాళ్లు చేసే పనులకు నాకు బాధ అనిపిస్తోందే తప్ప, కోపం రావడం లేదు. అది నా బలహీనతో, వాళ్ళ బలమో నాకు అర్థం కావడం లేదు. ప్రేమించడం తప్ప ద్వేషించడం నాకు రావట్లేదు. ద్వేషిస్తే వేరేలా ఉంటుంది. నేనేమీ బక్కోడిని కాదు.. ఆ వైలెన్స్ నేనూ చూపించగలుగుతాను. కానీ నేను ఆ వైలెంట్ రూట్ లో వెళ్లడం లేదు. నాకు ఏమైనా శాపాలు ఉన్నా నాతోనే పోవాలి అనుకుంటున్నా. నేను చూసింది నా పిల్లలకు ఇవ్వకూడదని అనుకుంటున్నా. అందుకే నిలబడ్డాను.. అడ్డుపడ్డాను.నేను మాట్లాడింది ఎవరూ తప్పని అనలేరు. ఎందుకంటే నేను మాట్లాడేదంతా నిజం."

"నేను ఇప్పుడు డిప్రెషన్ లోకి వెళ్ళలేదు. వాళ్ళు నా నుంచి అన్నీ తీసుకెళ్లిన రోజు బాధ పడ్డాను. దానిపై రియాక్ట్ అయ్యాను. బయటకు వచ్చి చెప్పాను. ఆ తర్వాత వెంటనే నా పనులతో బిజీ అయిపోయాను. 'భైరవం' సినిమా చూసుకున్నా. జీవితంలో మంచి చెడుల గురించి ఆలోచించా. నేనూ మౌనిక లైఫ్ లో ఏదోకటి సాధించాలని, ముందుకు వెళ్లడానికి ప్లాన్ చేసుకున్నాం. తిరుపతి, ఆళ్లగడ్డ, నంద్యాల, మంగళగిరిలో ఇండస్ట్రీలు పెట్టి ఉద్యోగాలు కల్పించాలని.. ఇలా మాకు ఎన్నో డ్రీమ్స్ ఉన్నాయి."

"మేం వాళ్ళ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఆస్తులను టచ్ చేయలేదు. ఇద్దరం కట్టుబట్టలతో బయటకు వచ్చాం. మేం హ్యాపీగా ఉన్నాం. గర్వంగా ఉన్నాం. ఇదంతా మేం కష్టపడి సంపాదించింది అని మా పిల్లలకు గర్వంగా చెప్పుకుంటాం. మేం మా బాటలో వెళు_న్నామే తప్ప, ఇస్తారా చస్తారా అనే మాటే లేదు. అది నా చుట్టుపక్కన ఉండేవాళ్ళకు తెలుసు. నేను దాన్ని ప్రూవ్ చేయాల్సిన అవసరం లేదు. వెనకాల కూర్చొని సామెతలు చెప్తాడే తప్ప.. నాకంటే నాలుగైదు సంవత్సరాలు పెద్దవారు. ఎదురుగా కూర్చొని మాట్లాడాటానికి ఏమైంది? నేను రెడీగా ఉన్నాను. వెనక నుంచి కేసులు వేసి సైలెంట్ గా ఉంటే ఎలా?" "అబద్ధపు కేసులో నా భార్య, ఏడెమినిది నెలల నా కూతురు పేర్లను ఎఫ్ఐఆర్ లో పెట్టించారు. మౌనిక తల్లిదండ్రులు బ్రతికి ఉంటే ఇలా చేసేవారా? అది నాకు చాలా బాధగా అనిపించింది. కేవలం నాపై నెగ్గడానికి ఇదంతా చేసారు. మనల్ని నమ్మి ఇంటికి వచ్చిన అమ్మాయికి ఇలా ఎలా చేస్తారు? ఒక ఆడపిల్ల వల్ల మీకు వచ్చిన ప్రమాదం ఏంటి? మేమిద్దరం ఆస్తితో సహా ఏమీ కోరుకోవడం లేదు. గొడవ జరగక ఆరు నెలల ముందు కూడా నాకు ఆస్తులు వద్దు అని మా నాన్నకి మెసేజ్ చేశాను. "గేట్లు బద్దలు కొట్టి లోపలకి వెళ్లడం నాకు ఒక సెకన్ పని. కానీ నేను చేయలేను. వాళ్ళు చేసింది పాపం. అది వాళ్ళ కర్మ. అది వాళ్ళకి, వాళ్ళు నమ్ముకున్న దేవుడికి వదిలేస్తాను. నేను సినిమాలు స్టార్ట్ చేసినా నా పర్సనల్ లైఫ్ ని తీసుకొచ్చి వాటిని ఆగేలా చేసారు. నేను ఏదైనా చేయాలని అనుకుంటే నా లోన్లు రాకుండా చేయడం.. నేను ముందడుగు వేయాలని చూస్తే ఏదోకటి చేసేవారు. ఇదంతా ఎందుకు? ఒకరి ఎదుగుదలను ఎందుకు ఆపడం?. అయినా నాకు కష్టపడే శక్తి ఉంది.. గుండె నిండా ధైర్యం ఉంది.



# సినీ పెద్దలకు వార్నింగ్

తెలుగు సినీ పరిశ్రమలో థియేటర్ల బంద్ అంశం ప్రకంపనలు రేపుతోంది. తమ డిమాండ్‌లు నెరవేర్చకపోతే జూన్ 1 నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు బంద్ అంటూ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశం తర్వాత థియేటర్ల బంద్ లేదని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే సినీ ఇండస్ట్రీని ఉద్దేశిస్తూ పవన్ కళ్యాణ్ ఓ ఘాటు లేఖ విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటుంటే.. వారికి ఏపీ ప్రభుత్వంపై కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదన్నారు పవన్ కళ్యాణ్. గత ప్రభుత్వం సినిమా నిర్మాతలు, అగ్రహీరోలను ఎలా అవమానించిందో మరిచిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాకుండా సినిమా రంగం అభివృద్ధినే చూస్తుందని అన్నారు. సినీ పరిశ్రమ ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తానని అన్నారు.

ఇండస్ట్రీలో రాజకీయాలు చాలా లోతుగా ఉంటాయని, ఇలాంటి రాజకీయాలతో చిత్ర పరిశ్రమ నలిగిపోతోందని బన్నీ వాసు అన్నారు. అవసరమైన టైమ్‌లో అనవసరమైన సమస్యలు సృష్టిస్తే చాలా పెద్ద సమస్యలకు దారితీశాయి. బుద్ధి ప్రధాన పాత్ర పోషించి ఉంటే ఈ సమస్యలను చాలా సులభంగా నివారించి ఉండేవారు అంటూ నాగవంశీ సెటైరికల్‌గా ట్వీట్ చేశారు. ఇక ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సైతం సినీ ఇండస్ట్రీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఇండస్ట్రీలోని నలుగురు పెద్దల కుట్ర అని.. విచారణ చేపట్టి అన్ని నిజాలు వెలికి తీస్తామన్నారు. తాజాగా ఈ వివాదంపై నిర్మాత, నటుడు బండ్ల గణేష్ స్పందించారు. 'సింహాన్ని దూరంగా చూడండి తప్పులేదు.. దగ్గరికెళ్లి కెలికారా.. ఇక మీ ఇష్టం' అంటూ పవన్ కళ్యాణ్ ఫోటో జతచేసి పోస్ట్ చేశారు. థియేటర్ల బంద్ విషయంలో పవన్‌పై కుట్ర పన్నారంటూ కొందరు ఇండస్ట్రీ పెద్దలపై వస్తోన్న ఆరోపణల విషయంలోనే బండ్ల గణేష్ ఇలా పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. పవన్ సింహంలాంటోడని.. ఆయన్ని కెలికితే ఊరుకోరని బండ్ల గణేష్ క్లారిటీ ఇచ్చేశాడు. పవన్‌కి తాను భక్తుడునని చెప్పుకునే బండ్ల గణేష్ ఆయనపై ఈగ కూడా వాలనివ్వరని తెలిసిందే. సినిమా ఈవెంట్లు, ప్రెస్‌మీట్లలతో ఛాన్స్ దొరికినప్పుడల్లా ఆయనపై తన భక్తిని చాటుకుంటూనే ఉంటారు.

# నాకు బ్యాక్‌గ్రౌండ్ లేదు.. అందుకే చేశా



సినీ నటి ఆదా శర్మ నెపోటిజంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సినిమా ఫ్యామిలీ నుంచి కాకపోవడంతోనే హారర్ సినిమా '1920'తో కెరీర్ ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. రొమాంటిక్ సినిమాతో కాకుండా, తొలి చిత్రంలోనే నల్లటి పళ్లతో దెయ్యంలా కనిపించడం ఏ కొత్త నటి చేయదని అన్నారు. అయినా ప్రేక్షకులు తనను ఆదరించారని, అందుకే విభిన్న పాత్రలు చేస్తానన్నారు. 'ది కేరళ స్టోరీ', 'బస్తర్' వంటి సినిమాల్లో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఆమె ఓ త్రిభాషా చిత్రంలో దేవతా రూపంలో నటిస్తున్నారు. ఈ కామెంట్స్ నెపోటిజంపై కొత్త చర్చకు దారి తీస్తున్నాయి.

సినీ ప్రపంచంలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నటి ఆదా శర్మ. హిందీతో పాటు సౌత్‌లో అనేక భాషల్లో నటించి మెప్పించిన ఈ బ్యూటీ... 2008లో విడుదలైన విక్రమ్ భట్ హారర్ చిత్రం '1920' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆమె ఆ తర్వాత ఎన్నో మంచి చిత్రాల్లో నటించింది. 1992, మే 11న ముంబైలో జన్మించిన ఆదా శర్మ చిన్నప్పటి నుంచే డ్యాన్స్, జిమ్నాస్టిక్స్‌పై ఆసక్తి కనబరిచేది. అదే ఆమె నటిగా ఎదిగేందుకు సాయపడింది. తెలుగులో హార్ట్ అటాక్, సన్నాఫ్ సత్యమూర్తి, క్షణం, కల్కి వంటి హిట్ చిత్రాల్లో నటించి ఇక్కడి ప్రేక్షకులకి దగ్గరైంది. నటనలో నైపుణ్యం, పాత్రల ఎంపిక ఆమెను ఇతర నటీమణులకంటే భిన్నంగా నిలిపాయి.

2023లో వచ్చిన 'ది కేరళ స్టోరీ'పై విమర్శలు వెల్లువెత్తినా ఆదా శర్మ నటనపై మాత్రం విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. అలాగే 'బస్తర్ : ది నక్సల్స్ స్టోరీ' సినిమా కూడా ఆమెకు మంచి పేరు తీసుకొచ్చింది. హారర్, రొమాంటిక్, థ్రిల్లర్ ఇలా ఏ జోనర్ అయినా సరే అన్నిరకాల పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పించే ఆదా శర్మ కొంతకాలంగా కేవలం హిందీ చిత్రాలపైనే ఫోకస్ పెట్టింది. తాజాగా నెపోటిజంపై ఈ అమ్మడు చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

'నేను సినిమా నేపథ్య కుటుంబం నుంచి వచ్చి ఉంటే కచ్చితంగా ఓ రొమాంటిక్ సినిమాతోనే ఎంట్రీ ఇచ్చేదాన్ని. ఒకవేళ నేను ఒప్పుకున్నా నా కుటుంబం అంగీకరించేది కాదు. ఎవరైనా తొలి సినిమాలోనే దెయ్యం పట్టినట్లు, నల్లటి పళ్లతో తెరపై కనిపించడానికి ఒప్పుకుంటారు. నేను ఇండస్ట్రీకి బయటి నుంచి వచ్చాను కాబట్టే హారర్ సినిమాతో ఎంట్రీ ఇవ్వాల్సి వచ్చింది. అయినప్పటికీ నేను అదృష్టవంతురాలిననే చెప్పాలి. నేను ఏ జోనర్ సినిమాతో వచ్చినా ప్రేక్షకు లు ఎప్పుడూ ఆదరించారు. అందుకే నేను కూడా విభిన్న పాత్రలు చేసేందుకు ధైర్యం చేస్తుంటాను. ఈ నేపథ్యం లోనే ది కేరళ స్టోరీ, బస్తర్ ది నక్సల్స్ స్టోరీ చిత్రాలు ఆదరణ పొందా యి' అని చెప్పుకొచ్చారు ఆదా శర్మ. ప్రస్తుతం ఆదా శర్మ ఓ విభిన్న చిత్రంలో నటిస్తోంది. కన్నడ, తమిళ్, హిందీ భాషల్లో తెరకెక్కే త్రిభాషా చిత్రంలో ఆమె దేవతా రూపంలో కనిపించనుంది.